
# దళారులను నమ్మొద్దు

## ఇల్లందు ఏఎంసీ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్‌కుమార్

**కారేపల్లి, కెరటం న్యూస్**

దళారుల మాటలు నమ్మి అన్నదాతలు మోసపోవద్దని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ పత్తి రైతులకు సూచించారు. గురువారం కారేపల్లి మండల క్రాడ్ రోడ్‌లో పలువురు రైతుల పత్తి పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలోనే పత్తిని విక్రయించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పత్తిరైతులకు మద్దతుగా క్వింటాకు రూ.8,110లు ప్రకటించిందని అన్నారు. తేమ శాతం లేకుండా పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మంచి ధరకు అమ్ముకోవాలని సూచించారు. దళారుల మాటలు నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పత్తిని అమ్ముకున్న రైతులకు నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ అవుతుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో



పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు పత్తి బిబి మోడ్ పింజ రకముకు క్వింటాకు రూ. 8,110లు, బీబీ ఎస్పీఎల్ రకం పత్తికి క్వింటాకు రూ.8,060 ఎంఈసిహెచ్ పత్తి రకానికి క్వింటాకు రూ.8010 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందన్నారు. దీన్ని బట్టి పత్తిలో 8శాతం తేమ శాతం ఉన్న పత్తికి మాత్రమే క్వింటకు రూ.8,110 అత్యధిక ధర చెల్లిస్తారని తెలిపారు. 9శాతం తేమ ఉన్న పత్తికి రూ.8028 రూపాయలు 10శాతం తేమ ఉన్న పత్తికి 7947.80లు, 11శాతం తేమ ఉన్న పత్తికి రూ.7866.70లు, 12శాతం తేమ ఉన్న పత్తికి రూ.7785.60 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా పత్తి పంటను ప్రతి ఒక్కరు తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ పత్తిని తీసుకుని వచ్చేటప్పుడు 8 నుండి 12 శాతం మధ్య తేమశాతం ఉండేలాగా చూసుకోవాలని అన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకున్న రైతులకు వారి ఆధార్ కార్డుతో పాటు వస్తే నేరుగా రైతుల ఖాతాలోకి ప్రభుత్వం నగదు జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందుకే రైతులు తమ పత్తిని నేరుగా సీసీఐ కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించుకోవాలని తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం సిద్ధంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పత్తి రైతులకు అవగాహన కల్పించేందుకు గాను కారేపల్లి, కామెపల్లి, ఇల్లందు, టేకులపల్లి తదితర ప్రాంతాల్లో నేరుగా పత్తి రైతులను కలుసుకుని వారికి పత్తిని ఎక్కడ విక్రయించాలనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సిబ్బంది రంజిత్, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

